# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారం, మార్చి 17, 2011

13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- IV నంబరు -- 2

శక సంవత్సరం – 1932, ఫాల్గుణం – 26

## THURSDAY, THE 17th MARCH, 2011

**13 L.A. VII SESSION, VOL—IV No. - 2**

***26 - Phalgun, 1932 - S.E.***

#

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశం : ఇరవయ్యవ రోజు)**

**గురువారం, మార్చి 17, 2011**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం
2. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి
3. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
4. 2011-2012 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)
గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు
5. కోత తీర్మానాలు (అనుబంధం-1)
6. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

---------

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## గురువారం, మార్చి 17, 2011

***

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

***

### సభా కార్యక్రమం

MR.DEPUTY SPEAKER: - Give a very warm welcome in the Morning.

(No sooner the Hon'ble Deputy Speaker entered into the House, the slogan like Jai Telangana rented the air from the Members belonging to Congress Party)

(Slogans continued with chorus)

### సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

(ఈ దశలో కొంతమంది టిడిపి సభ్యులు మంత్రికి భూబదలాయింపులు రద్దు చేయాలి, మొత్తం కేటాయింపులపై శాసన సభ కమిటీ వేయాలి, బ్రాహ్మణి ఇన్ఫో టెక్ భూములను రద్దు చేయాలి అనే ప్లకార్డులు ప్రదర్శిస్తూ పోడియం వద్దకు దూసుకువచ్చారు.)

Give a very warm welcome in the Morning. This is not proper. Please do not come to the Podium. Please do not come to the Podium. This is not proper.

(అప్పటికే పోడియం వద్దనున్న కొంతమంది టిడిపి సభ్యులు మంత్రికి భూబదలాయింపులు రద్దు చేయాలి, మొత్తం కేటాయింపులపై శాసనసభ కమిటీ వేయాలి, బ్రాహ్మణి ఇన్ఫో టెక్ భూములను రద్దు చేయాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

(Interruptions from Congress Party Members and Telugu Desam Party Members)

Please go back to your seats. This is not proper. Please go back. You also advise your Members not to come to the podium.

(పోడియం వద్దనున్న కొంతమంది టిడిపి సభ్యులు మంత్రికి భూబదలాయింపులు రద్దు చేయాలి, మొత్తం కేటాయింపులపై జెపిసి వేయాలి, బ్రాహ్మణి ఇన్‌ఫో టెక్ భూములను రద్దు చేయాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

Please go back to your seats. I am in receipt of Adjournment Motions.

Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding allocation of funds for Welfare of Backward Classes is disallowed.

Adjournment Motion given notice of by Sri Julankanti Ranga Reddy Garu regarding the alleged allotment of Government lands to private individuals and Companies in the name of SEZs is disallowed.

After a long time Mr.Kishan Reddy is back in the House.

( పోడియం వద్దనున్న కొంతమంది టిడిపి సభ్యులు అక్రమ భూకేటాయింపులు రద్దు చేయాలి, మొత్తం కేటాయింపులపై జెపిసి వేయాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ డి. శ్రీధర్‌బాబు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, నిన్న కూడా చెప్పడం జరిగింది. గవర్నమెంట్ స్టాండ్ క్యాటగారికల్‌గా చెప్పాము. స్పెసిఫిక్ అంశాలుంటే గౌరవ ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ పైన రెవ్యూ చేయడం జరుగుతుందని నిన్న గౌరవ మంత్రి గీతారెడ్డి గారు కూడా చెప్పడం జరిగింది. తిరిగి దానిని ప్రస్తావనకు తీసుకురావడం సభను స్టాల్ చేయడం జరుగుతోంది. ప్రతి రోజూ ఇలాగే జరుగుతోంది. క్వశ్చన్ అవర్ ఉంది, డిమాండ్సు ఉన్నాయి. పిటిషన్ అవర్ కూడా ఉంది. మీరు చెప్పదలచుకున్న అంశాన్ని క్వశ్చన్ అవర్‌లో కాని డిమాండ్సులో కాని చెప్పవచ్చు. ఇవన్నీ ఉన్నప్పటికీ ఇలా చేయడం సరికాదు.

(ఈ దశలో టిడిపి సభ్యులు కొంతమంది ఆహా, ఓహో అని అనసాగారు.)

ఓహో, ఆహా అన్నంతమాత్రాన కాదు. ఒక ప్రధానమైన విషయం నిన్న పత్రికలలో ప్రస్తావనకు వచ్చింది. ఈ రోజు ఇంకొక పత్రికలో దానికి ఆన్సర్ వచ్చింది. దానికి జవాబు మేము చెప్పడం అంటే ఎలా అధ్యక్షా.

MR.DEPUTY SPEAEKR: Even the Hon'ble Minister is losing his patience. The Government has made an appeal to all of you to co-operate.

SRI P.KESHAV (Uravakonda): Let me express our opinion Sir. ఒక పేపర్‌లో ఆరోపణలు వచ్చాయంటే ఇంకో పేపర్‌లో సమాధానం వచ్చిందంటే అది బైబిలా, ఖురానా అధ్యక్షా. పేపర్ చూసి అసెంబ్లీకి రావడం మానివేయాలా?

MR.DEPUTY SPEAKER: There should not be any heated arguments early in the Morning. Let us not express heated arguments. Please go back to your seats. I request the Hon'ble Members to go back to their seats.

శ్రీ పి. కేశవ్: మంత్రి గారి సమాధానం చాలా నిర్లక్ష్యంగా ఉంది. అలా చెప్పడం శాసన సభను అవమానించడం సర్. పేపర్ చదవమని చెప్పడం చాలా బాధాకరం సర్.

MR.DEPUTY SPEAKER: The House adjourned for Half-an hour.

**(The House then adjourned for half-an-hour at 9.08 a.m.)**

ఉ.10-40

(The House was reassembled at 10-40 A.M. with the Hon'ble Deputy Speaker in the Chair.)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

MR. DEPUTY SPEAKER: All the questions are postponed.

(టిడిపి సభ్యులు కొంతమంది పోడియం వద్దకు దూసుకు వచ్చి జెపిసి వేయాలి, అక్రమ భూకేటాయింపులు రద్దు చేయాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

## 2011-2012 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

MINISTER FOR SECONDARY EDUCATION (Sri K. Parthasarathi): Sir, I beg to move –

"That the Government be granted a sum not exceeding Rs. 14024, 80, 91, 000/- under Demand No. XII (12) – School Education"

MINISTER FOR HIGHER EDUCATION AND TECHNICAL EDUCATION (Sri Damodar Rajanarsimha ): Sir, I beg to move –

"That the Government be granted a sum not exceeding Rs. 2501,13,08,000/- under Demand No. XIII (13) – Higher Education "

" That the Government be granted a sum not exceeding Rs. 836, 25, 73,000/- under Demand No. XIV (14) – Technical Education."

MINISTER FOR TOURISM (Sri Vatti Vasantha Kumar): Sir, I beg to move-

"That the Government be granted a sum not exceeding Rs. 132,97,96,000/- under Demand No. XV (15) Sports and Youth Services."

MINISTER FOR MEDICAL EDUCATION ( Sri D.L.Ravindra Reddy): Sir, I beg to move—

"That the Government be granted a sum not exceeding Rs. 5040, 07,79,000/- under Demand No. XVI (16) – Medical and Health."

## కోత తీర్మానాలు

MR DEPUTY SPEAKER: Demands moved.

Cut Motions from 379 to 525 are deemed to have been moved (అనుబంధం-1).

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

( పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు కొంతమంది జెఎల్‌సి వేయాలి, అక్రమ భూకేటాయింపులు రద్దు చేయాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

MR. DEPUTY SPEAKER: That is not proper. Please don't do that. This is not proper. You cannot come h ere. Please tell your members. You should not come in the way.

(Interruptions)

You have to get the cake and eat it too.

(పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు కొంతమంది వెంటనే జెఎల్‌సి వేయాలి, అక్రమ భూకేటాయింపులు రద్దు చేయాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

We have to move on with some other business.

(Interruptions)

Minister for Legislative Affairs.

SRI D. SRIDHAR BABU (Minister for Legislative Affairs): Time and again, we are requesting the Hon'ble Members to cooperate with the Chair, and to run the proceedings of the House. We have the Demands. They have to be discussed. Not a single demand was discussed so far.

దయచేసి గౌరవ సభ్యులను మరొకసారి కోరుతున్నాను. ప్రభుత్వ స్టాండ్ క్లియర్‌గా సభ ముందు ఉంచడం జరిగింది. వారు రాజకీయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు సభకు సంబంధించిన ప్రధానమైన

అంశాలను వదలిపెట్టి , ఈ అంశాన్ని పట్టుకొని వారు సభను స్టాల్ చేయడం సబబు కాదు. రాజకీయం చేయాలంటే బయటకు వెళ్లి రాజకీయం చేయమనండి. ప్రెస్ ఉంది. బయట మాట్లాడవచ్చు. సభాసమయాన్ని వృధా చేస్తున్నారు. గౌరవ సభ్యులను మరొకసారి కోరుతున్నాను. బిజినెస్ జరిగే విధంగా, గవర్నమెంట్ పరంగా అన్ని విషయాల గురించి మాట్లాడడానికి రెడీగా ఉన్నాము. గవర్నమెంట్ రెడీగా ఉంటే వాళ్లు పారిపోతే ఎలా?

(Interruiptions)

MR. DEPUTY SPEAKER: You should cooperate. Please cooperate. You want to make a demand, no subject.

( పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు కొంతమంది జెఎల్సి వేయాలి, అక్రమ భూకేటాయింపులు రద్దు చేయాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

(With Sri P.Keshav) Please call back your members. I will give you mike. Please call back your members.

( All the T.D.P. Members resumed their seats)

శ్రీ పి. కేశవ్: మంత్రులు డిమాండ్సు ఇంట్రడ్యూస్ చేసేటప్పుడు, మెంబర్స్ అడ్డు ఉంటే అప్పుడు అడ్డనిపించదా?

(Interruptions from Ruling Party members)

స్పీకర్ సర్, మంత్రులకు సభా సాంప్రదాయాలు నేర్పించండి. ఈ రోజు డెడ్‌లాక్ ప్రభుత్వం ముందు ఉంది. దాని మీద ఏ రకమైన పరిష్కారం సూచించకపోతే ఎలా? ఈ రోజు పార్లమెంట్‌లో 25 రోజులపాటు సభ జరగలేదు. జరపలేక కాదు. సభాధిపతి ప్రతిపక్షాలకు గౌరవం ఇచ్చి సభాసాంప్రదాయాల ప్రకారం గవర్నమెంట్‌ను ఆ విషయం రెజాల్వ్ చేయమని అన్నారు. ఇక్కడ మేము డిమాండ్ చేస్తున్నా, అక్కడ ఛైర్‌లో కూర్చుని తమరు డిమాండ్సు ఇంట్రడ్యూస్ చేయమని చెబితే అది సభా సాంప్రదాయాలను గౌరవించినట్లు అవుతుందా? మన రూల్సు బుక్ అటువంటి వాటిని పర్మిట్ చేస్తుందా? Let me complete.

MR. DEPUTY SPEAKER : Relax

శ్రీ పి. కేశవ్: హౌస్ ఆర్డర్‌లో లేనప్పుడు గవర్నమెంట్ బిజినెస్ నడపడాన్ని రూల్సు పర్మిట్ చేయవు. హౌస్ ఆర్డర్‌లో లేదని మీరు గుర్తించి , డిమాండ్సు ఇంట్రడ్యూస్ చేయడం ఒక వైపు, మంత్రి గారు లేచి రాజకీయం చేస్తున్నారనడం మరొక వైపు జరిగింది. మేము ఈ నిమిషం వరకు రాజకీయం చేసి మాట్లాడలేదు.

ప్రభుత్వ ధనాన్ని కాపాడవలసిన బాధ్యత శాసన సభకు ఉంది. శాసన సభలో మాట్లాడవద్దు, మీడియా పాయింటు వద్ద మాట్లాడమని మంత్రి గారు అంటున్నారు. మంత్రి గారికి అది తగదు. ఒక పత్రికలో వార్త వస్తే, ఇంకో పత్రికలో సమాధానం ఉందని అంటారు. అంటే పేపర్లు చదువుకోవడానికి ప్రజలు మాకు ఓటు వేశారా? శాసన సభకు మంత్రులు జవాబుదారీ కాదా? మంత్రులకు సిగ్గులేదా? ప్రభుత్వం ఇలాంటి మాటలు మాట్లాడడమేమిటి? శాసన సభను అవమానిస్తున్నందుకు క్షమాపణ చెప్పవలసిన అవసరం ఉంది.

MR.DEPUTY SPEAKER: Please don't use such words.

శ్రీ పి. కేశవ్ః ప్రభుత్వం రెవ్యూ చేస్తుందని అంటున్నారు. రెవ్యూలతో కాలం గడిపితే ఎలా? ఆలోచిస్తామంటే ఆరు నెలలు, పరిశీలిస్తామంటే పది నెలలని అర్థమా? ప్రజలకు సమాధానం చెప్పాలి. వేల కోట్ల రూపాయలు ధనం దుర్వినియోగం అవుతుంది. స్టూడెంట్సు స్కాలర్‌షిప్స్‌కు రూపాయి ఇవ్వడం లేదు. పెన్షన్సు ఇవ్వలేకపోయాము.

MR. DEPUTY SPEAKER: Let me interrupt you here. మీరు కోరిన సమాధానం స్పష్టంగా మంత్రి గారు చెప్పారు. ముఖ్యమంత్రి గారు చెప్పారు. I have also verified the records. In the records, the Hon'ble Chief Minister has assured the House that he will review all the projects and the land allotted to them. Where is the question here?

శ్రీ పి. కేశవ్ః ముఖ్యమంత్రి గారు కాని మంత్రులు కాని రెవ్యూ చేస్తామని చెబుతున్నారు. అందులో ఏమి జరుగుతుందో ఇక్కడ మాట్లాడడం సబబు కాదు. I am not going into that. రెవ్యూల మీద మాకు నమ్మకం లేదు. మరల కాలయాపన చేయడం సరికాదు. శాసన సభ కమిటీ ద్వారా నిగ్గు తేలాలి. వివరాలన్నీ ప్రజల ముందుకు రావాలన్నదే మా డిమాండ్. దాని పరిష్కారానికి మీరు ప్రయత్నం చేయాలి. మీరు ప్రభుత్వానికి సహకరించే విధంగా చేయడం మంచిది కాదు. హౌస్ ఆర్డర్‌లో లేనప్పుడు సభ జరపడం సాంప్రదాయం కాదు. జెఎల్‌సి వేయాలని మా డిమాండ్.

MR. DEPUTY SPEAKER: Don't say that. Minister Garu.. I will not allow that. You raise a demand and be limited to that.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః గత నెల 17 నుండి అనేకసార్లు మీరు కూడా అప్పీల్ చేస్తున్నారు. అయినప్పటికీ బడ్జెట్ సెషన్ అని అందరికీ తెలుసు. సీనియర్ మెంబర్. సభకు సంబంధించిన ప్రధానమైన అంశాలు డిస్కస్ చేయాలనే ఉద్దేశ్యంతో గౌరవ ఉప సభాపతి గారు పదే పదే చెబుతున్నారు. సభ్యులు ప్రజాస్వామ్య విలువల గురించి, హౌస్ స్టాల్ చేసే విషయంలో రూల్సు గురించి చెబుతున్నారు. రూల్సు బుక్ ప్రకారం పాటిస్తే వాళ్లు పోడియం దగ్గరకే రాకపోయేవారు. పార్లమెంటులో ప్రొసిజర్స్ గురించి చెప్పారు. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన

తరువాత పార్లమెంటులో ఎప్పుడూ ఈ విధంగా చేయరు. పార్లమెంట్‌లో 25 రోజులు ఇలా చేశారని చెప్పారు. పార్లమెంట్‌లో పోడియం వద్దకు వచ్చి ఈ విధంగా గొడవ చేయరు. పార్లమెంట్‌లో రెండు రోజులు గొడవ చేసినప్పటికీ సమస్య పరిష్కారం గురించి ఆలోచిస్తారు. పార్లమెంట్‌లో ప్రొసిజర్సు అండ్ ప్రాక్టీసెస్‌ను అందరూ గౌరవించాలని వారంటున్నారు. ట్రెజరీ బెంచెస్ నుండి పూర్తి స్థాయిలో సహకరిద్దామని ఉన్నప్పటికీ, మీరు ఇలా చేయడం సరికాదు. ప్రతి ప్రశ్నకూ సమాధానం చెప్పాలని చూస్తుంటే మీరు సహకరించడం లేదు. శాసన ఉప సభాపతి విషయంలో మీరు చెప్పిన మాటలను తప్పకుండా విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఉంది. డిమాండ్సు మూవ్ చేస్తున్న సందర్భంలో, బడ్జెట్ సెషన్ కాబట్టి దానికున్న ప్రాముఖ్యతను గుర్తించి అందరూ సహకరించవలసింది పోయి ఈ విధంగా మాట్లాడడం సబబు కాదు. అదే విధంగా ఎవరు సిగ్గుపడాలో వారే ఆలోచన చేసుకోవాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం స్టూడెంట్సు స్కాలర్‌షిప్స్ విషయంలో రాజీ లేకుండా, విద్యార్థుల అకడమిక్ ఇయర్ నష్టపోకుండా లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే. ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో స్పష్టంగా ముందుకు పోతున్నారు. దానికి దీనికి ముడి పెట్టవద్దు. గవర్నమెంట్ స్టాండ్‌ను మా పక్షాన అనేకసార్లు చెప్పడం జరిగింది. డిమాండ్సులో చర్చించుకుందామని, గౌరవ సభ్యులందరూ సహకరించాలని సభ ద్వారా కోరుతున్నాను.

ఉ.10.50

మీరు అడిగే ప్రతి ప్రశ్న పైన డిమాండ్స్‌లో చర్చించుకొనే అవకాశముంది. ఆ సంగతి వారికి తెలియక కాదు కానీ, తెలిసి కూడా ఇలా చేయడం సబబు కాదు. శాసన సభకు సంబంధించి మేం ఎక్కడా కూడా వెనక్కి పోవడంలేదు. నిన్న జరిగిన అంశంపై ఒక ప్రధాన దినపత్రికలో ప్రముఖంగా వార్త వచ్చింది. ప్రొద్దున చూస్తే ఇంకో దినపత్రికలో ఆన్సర్ లాగా వచ్చింది. అదే విషయాన్ని సభ దృష్టికి తీసుకొచ్చాం గానీ దీనికి ఉన్న శాంక్టిటీని గానీ మేం ఎక్కడా..........

(అంతరాయం)

గౌరవ సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెబుతాం గానీ ఎక్కడో వచ్చిన వార్తకు సమాధానం చెప్పమనడం ఏమిటి? ఎవరు ముందు వచ్చారో, ఎవరు వెనక వచ్చారో మాకు ఏమి సంబంధం? అందుకనే సభ్యులను నేను మరొకసారి కోరుతున్నాను. ఈ అంశాన్ని ఇక్కడితో వదలివేసి సభా వ్యవహారాలు నడపడానికి, సభను సజావును నడిపించేందుకు సహకరించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: I think it is a very valid point. You can raise this point in the Demands. You have already moved the demands on industry. You can discuss about it.

శ్రీ పయ్యావుల కేశవ్‌: (మైక్ లేకుండా) అధ్యక్షా, ఇది చాలా సీరియస్ ఇష్యూ. చాలా ఆషామాషీగా తీసుకుంటున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా మాకు బాధ్యత ఉంది. ప్రభుత్వానికి సహకరించడానికి, బడ్జెట్ పాస్ చేసుకోవడానికి సహకారాన్ని అందించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. ప్రధాన ప్రతిపక్షం ఒక తీవ్రమైన ప్రజా దుర్వినియోగ అంశాన్ని సభలో ప్రస్తావిస్తే, బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం నుంచి కేటగారికల్‌గా అస్యూరెన్స్ లేకుండా, కనీసం ఆ దిశలో ప్రయత్నం కూడా చేయడం లేదు.

MR. DEPUTY SPEAKER: I will call for a floor leaders' meeting in my Chambers. I request all the Floor Leaders to come to my Chambers for the meeting. .

The House is adjourned for half an hour.

(The House then adjourned at 10-53 a.m.)

మ.12.40

(The House re-assembled at 12.42 PM with the Hon'ble Deputy Speaker in the Chair)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(సభ ప్రారంభం కాగానే టిడిపి సభ్యులు "మంత్రికి భూకేటాయింపులు రద్దు చేయాలి", "బ్రాహ్మణి, ఇన్‌ఫోటెక్‌కి ఇచ్చిన భూములను రద్దు చేయాలి", "మొత్తం భూకేటాయింపులపై శాసన సభా కమిటీ వేయాలి" మంత్రి వెనకున్న కంత్రీ ఎవరు" అని వ్రాసివున్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

MR. DEPUTY SPEAKER: I have tried to resolve the issue. I have called for the Floor Leaders to break the deadlock. మీ కోరిక మేరకు ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌కు పిలిచాను. మనమందరం కొద్దిసేపు దాన్ని గురించి చర్చించుకుని ప్రభుత్వం తరఫు నుంచి మనకు రావలసిన సమాచారం కొరకు తప్పకుండా మీరు చర్చలో పాల్గొనమని ప్రభుత్వం మీరందర్నీ కోరడం జరిగింది.

(టిడిపి సభ్యులు "వెయ్యాలి, వెయ్యాలి, జెఎల్‌సి వెయ్యాలి" అని నినాదాలు చేయసాగారు)

Please hear me. So, leave it at that. Please co-operate and let us go on with the debate in the House. డిమాండ్స్ పైన మాట్లాడుకుని దాన్ని గురించి చర్చించండి. ఫ్లోర్ లీడర్స్ సమావేశంలో మనమందరం దీని గురించి మాట్లాడుకున్నాం. ప్రభుత్వం తరఫు నుంచి కూడా వాళ్లు స్పందించారు. మీరు సహకరించి సభను జరుపుకోవాలి గానీ ఈ విధంగా అడ్డుకుంటే ఏ మాత్రం ఉపయోగం ఉండదు. ఇప్పటికే చాలా సమయం మనం వృధా చేసుకున్నాం. సభా సమయాన్ని ఉపయోగించుకోండి.

(At this juncture, most of the Hon'ble Members belonging to TDP rushed to the Podium and began raising slogans.)

("వెయ్యాలి, వెయ్యాలి, జెఎల్‌సి వెయ్యాలి", "అక్రమ భూకేటాయింపులు రద్దు చేయాలి" అని పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

MR. DEPUTY SPEAKER: This is not good. The Government has already announced that they will have a review of all the projects. I do not think you should raise it again.

(నినాదాల కొనసాగింపు)

No.  Please call back your members.  Please call back your members.

(నినాదాల కొనసాగింపు)

Please call back your members.  ఇట్లాంటి స్లోగన్స్ ఎప్పుడూ వినలేదు.  What is this? This is not proper.  ఇది శాసన సభ. ఈ విధంగా మీరు స్లోగన్స్ చేస్తే ఎట్లా?  The House is adjourned to meet again at 9.00 A.M tomorrow.

(The House then adjourned at 12.45 P.M to meet again at 9.00 A.M on Friday, the 18th March, 2011.)